క్లుప్తంగా

ఘనంగా పాండురంగ కల్యాణం



చేబ్రోలు పాండురంగస్వామి ఆలయంలో కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

ఉంగుటూరు: చేబ్రోలు పాండు రంగస్వామి ఆలయంలో 33వ కార్తీకమాస మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయంలో రుక్మిణి సమేత పాండు రంగస్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఉభయదారులుగా వ్యవహరించే భక్త దంపతులచే స్వామి వారికి పూజ చేసి, సాయంత్రం ఆరు గంటల నుంచి కల్యాణోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. కార్యక్రమాలను ఉత్సవ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

ఉత్తమ సమాజ స్థాపనే లక్ష్యం



పూళ్లలో నిత్యావసర సరుకులు అందిస్తున్న దృశ్యం

భీమడోలు: ఉత్తమ సమాజ స్థాపనకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తనవంతు కృషి చేస్తోందని మానవత మండల అధ్యక్షుడు సుగుణాకర్, మండల చైర్మన్ గుల్ల నూకరాజులు పేర్కొన్నారు. పూళ్లలో బుధవారం నిర్వహించిన మానవత మండల స్థాయి కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఇంటి యాజమానులు మృతితో జీవనాధారం కోల్పోయిన కుటుంబాలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి బియ్యం, నిత్యావసర సరుకులు, ఆర్థిక సాయం అందించారు. పున్నం గోపి ఆ కుటుంబాలకు దుస్తులు అందించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ పులిచర్ల వెంకట కృష్ణారావు, పూర్వపు అధ్యక్షుడు పచ్చా వెంకటేశ్వరరావు, ఉన్నమట్ల సత్యనారాయణ, రీజ యన్‌కో చైర్మన్ పి.సాంబశివరావు పాల్గొన్నారు.

సీసీ డ్రెయిన్ పనులకు శంకుస్థాపన



సీసీ డ్రెయిన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని

దెందులూరు: గాలాయగూడెం ఎస్సీ ఏరియాలో సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులకు బుధవారం వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని శంకుస్థాపన చేశారు. సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తోట అచ్చియ్య, ఎంపీటీసీ సొంగా ప్రమీలా రాణి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటి లక్ష్మణరావు, పెద్దిశెట్టి బసవయ్య, పార్టీ నాయకులు తోట వెంకన్న, వార్డు మెంబర్లు శ్రీధర్, రాజేష్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

డీఎల్‌డీఓ లక్ష్మికి ఘన సత్కారం



డీఎల్‌డీఓ లక్ష్మిని సత్కరిస్తున్న మండల అధికారులు

దెందులూరు: ఎంపీడీఓగా విశిష్ట సేవలందించిన ఏబీపీపీ లక్ష్మి ఏలూరు డీఎల్‌డీఓగా పదోన్నతి రావడం సంతోషంగా ఉందని మండల ప్రత్యేకాధికారి కృపావరం, తహసీల్దార్ ఎన్వీ నాంచారయ్య, ఎంపీడీఓ భీమరాజు, ఏపీఓ వేణు గోపాల్ అన్నారు. బుధవారం దెందులూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ భీమరాజు, దెందులూరు గ్రామ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు వీఎస్ చౌదరి ఆధ్వర్యంలో లక్ష్మిని సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధి ఏపీఓ దశరథరామ్‌జీ, వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఓ, ఏఈలు చౌదరి, రాజేంద్ర తదితరులున్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరుడికి పూజలు

ఉంగుటూరు: నాచుకుంటలో నాగవల్లి సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి బుధవారం పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో సుమారు రూ. 8 లక్షలతో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించామన్నారు. ఈనిర్మాణానికి అయ్యే ఖర్చును గ్రామానికి చెందిన వంకన వెంకట రత్నం కుటుంబ సభ్యులు భరించినట్లు చెప్పా రు. ఇటీవలే ఆలయంలో నాగవల్లీ సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ ప్రారంభోత్సవం నిర్వహించినట్లు వివరించారు.

నిబంధనలు పాటించాలి

దెందులూరు: అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు భారత ఎన్నికల నియమావళిని పాటిస్తూ ఎన్నికల సిబ్బందికి సహకరించాలని దెందులూరు నియోజకవర్గ ఈఆర్‌ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. బుధవారం దెందులూరు కార్యాలయంలో నియోజకవర్గంలోని రాజకీయ పార్టీలతో ఆయన అవగాహన సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా చేరికపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్లు ఎన్వీ నాంచారయ్య, నాగరాజు, విజయ్‌కుమార్, శ్రీనివాసరావు, ఎలక్షన్ డీటీ నాగేశ్వరరావు ఉన్నారు.

సంక్షేమానికి సమాంతరంగా గ్రామాభివృద్ధి

ఉత్సాహంగా వై ఏపీ నీడ్స్ జగన్

నిడమర్రు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమానికి సమాంతరంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ అన్నారు. బుధవారం బువ్వనపల్లి గ్రామ సచివాలయం–2 పరిధిలో సత్యకుమార్ ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సందడిగా ముగిసింది. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో సత్యకుమార్ మాట్లాడుతూ గ్రామంలోని డ్రెయినేజీ ప్రక్షాళన చేసి పక్కా డ్రెయిన్ నిర్మాణాలు దాదాపు పూర్తయినట్టు చెప్పారు. దశాబ్దకాలంగా ఉన్న గ్రామ శ్మశాన వాటిక పనులుసైతం పూర్తయినట్టు తెలిపారు. 50 ఏళ్లుగా నోచుకుని మంచినీటి చెరువు ప్రక్షాళన ఈ ప్రభుత్వంలోనే జరిగిన విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. యూపీ స్కూల్ నుంచి అడవికొలను రోడ్డు వరకు సీసీ రహదారి మంజూరైందని, వర్షాలు తగ్గిన వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. బువ్వనపల్లి సచివాలయం–2 పరిధిలో నాలుగున్నరేళ్లుగా రూ.18.5 కోట్లు ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ఖర్చు చేసిందని చెప్పారు. ఈ వివరాలతో కూడిన సంక్షేమ బోర్డును గ్రామ పంచాయతీ వద్ద సత్యకుమార్ ఆవిష్కరించారు. తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సత్యకుమార్ ఇంటింటికి వెళ్లి గ్రామ అభివృద్ధికి సంబంధించిన బ్రోచర్స్ పార్టీ శ్రేణులతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ నాడు అచ్యుత రామారావు, సర్పంచ్ కిలారి సత్యవతి రవి బాబు, వైస్ ఎంపీపీ సమయం వీరరాఘవులు, పార్టీ అధ్యక్షుడు కాన్వెంట్ శ్రీను, ఎంపీటీసీ వలపు రాజేశ్వరి, అల్లుమోలు గంగారాం, సంకు శ్రీను, గాజుల నాగేశ్వరరావు, సంకు నాని, లింగబత్తి లక్ష్మీ నారాయణ, పసుపులేటి గణపతి తదితరులున్నారు.

పారదర్శకంగా పథకాల అమలు

భీమడోలు: దేశచరిత్రలో సంక్షేమ పథకాల లబ్ధిని పారదర్శకంగా ఇంటింటికీ అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎంపీపీ కనమాల రామయ్య అన్నారు. ఆగడాలలంక గ్రామంలో బుధవారం సాయంత్రం ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం పార్టీ శ్రేణులు ఉత్సాహంగా నిర్వహించారు. సచివాలయం వద్ద నాలుగున్నర ఏళ్లలో ప్రజలకు అందించిన రూ.38 కోట్ల విలువ గల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన భారీ ఫ్లెక్సీని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భలే రాంబాబు అధ్యక్షత ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీపీ కనమాల రామయ్య, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్‌లు ప్రసంగించారు. రాష్ట్రం అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నా ప్రతి సంక్షేమ పథకాన్నీ సీఎం జగన్ ప్రజల చెంతకు చేర్చారని తెలిపారు. ప్రజల గుండెల్లో కొలువైన జగన్ను రెండో సారి ప్రజలంతా ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. అనంతరం సచివాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలు పొందిన పథకాల లబ్ధిని వివరించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యనిర్వాహక సభ్యుడు తుమ్మగుంట రంగ, సచివాలయాల మండల కన్వీనర్ మద్దుల రాజా, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ భలే నాగలక్ష్మి, నాయకులు సైదు గోపాలకృష్ణ, ఘంటసాల విజయ కొండలు తదితరులు పాల్గొన్నారు.



నిడమర్రు : బువ్వనపల్లిలో పథకాల బ్రోచర్ అందిస్తున్న సంకు సత్యకుమార్



భీమడోలు : ఆగడాలలంకలో ఫ్లెక్సీని ఆవిష్కరించిన ఎంపీపీ రామయ్య, పార్టీ మండల కన్వీనర్ సత్యశ్రీనివాస్



ఉంగుటూరు : కైకరం సచివాలయం-1 పరిధిలో పథకాల బోర్డును ఆవిష్కరించిన వైఎస్సార్ సీపీ నాయకులు



దెందులూరు : చల్లచింతలపూడిలో పార్టీ జెండాను ఎగరేస్తున్న కామిరెడ్డి నాని



పెదవేగి : మాట్లాడుతున్న ఎంపీపీ రమ్య

విజయవంతంగా వై ఏపీ నీడ్స్ జగన్

ఉంగుటూరు: మండలంలోని కైకరం సచివాలయం –1 పరిధిలో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్టు వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. తొలుత సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డ్‌ను ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సచివాలయ పరిధిలో వెంకట కృష్ణాపురం, రామన్నగూడెం, బ్రహ్మానందపురం గ్రామాల్లో పథకాలపై ఇంటింటి ప్రచారం చేశారు. సచివాలయం–1 పరిధిలో నాలుగన్నరేళ్లలో సుమారు రూ.34 కోట్ల సంక్షేమం అభివృద్ధి జరిగిందని నాయకులు వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ, పార్టీ ఏలూరు జిల్లా పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షుడు పుప్పాల గోపి, చేబ్రోలు సొసైటీ అధ్యక్షుడు పాపారావు బాబ్జి, ఉపసర్పంచ్ మట్ట మురళీకృష్ణ, ఎంపీటీసీ పంతులు వెంకన్న బాబు, వైసిపి నాయకులు నక్క శ్రీనివాసరావు, గెంజి ప్రభాకర్, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

చల్లచింతలపూడిలో రూ.26.8 కోట్ల అభివృద్ధి

దెందులూరు: చల్లచింతలపూడి గ్రామంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.26 కోట్ల 8 లక్షల అభివృద్ధి, సంక్షేమం అందించారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని అన్నారు. చల్లచింతలపూడిలో సర్పంచ్ బైగాని వెంకటేశ్వరమ్మ శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. తొలుత పార్టీ పతాకాన్ని నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు ఎగురవేశారు. ఇంటింటికి వెళ్లి నాలుగున్నరేళ్లలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ కట్టా ఏసుబాబు, పార్టీ నాయకులు నల్లూరి వెంకట్రామయ్య (బాబి), గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, తదతరులు పాల్గొన్నారు.

జగన్‌తో ప్రజలకు మేలు

పెదవేగి : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో ప్రజలందరికీ మేలు చేకూరిందని ఎంపీపీ తాతా రమ్య అన్నారు. బుధవారం పెదవేగి మండలం అంకన్నగూడెం సచివాలయం వద్ద పల్లెకు పోదాం కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించి మాట్లాడారు. జగనన్న పాలనలో జరిగిన మంచిని ప్రజలకు చెప్పేందుకు, 2019లో ఇచ్చిన హామీలు 99 శాతం నెరవేర్చిన విషయాన్ని, మళ్లీ జగనన్నని సీఎంగా చేసుకోవాలని చెప్పే కార్యక్రమమే వై ఏపీ నీడ్స్ జగన్ అని వివరించారు. తొలుత వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేసి, సంక్షేమ పథకాల ప్రదర్శన ఫ్లెక్సీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ దుక్కిపాటి మహలక్ష్మడు, ఎంపీటీసీ పిల్లి రామకృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు జానంపేట బాబు, ఎంపీడీఓ జీఆర్ మనోజ్, ఈఓఆర్డీ శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాల వర్తింపు



పెదపాడు : కలపర్రులో సంక్షేమ బోర్డును ఆవిష్కరించిన జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ

పెదపాడు: అర్హతే ప్రామాణికంగా పథకాలను వర్తింపజేస్తున్నట్టు జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. పెదపాడు మండలం కలపర్రు గ్రామంలో బుధవారం నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో రైతు భరోసా, గ్రామ సచివాలయం, హెల్త్ సెంటర్లు, సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించి గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పాటుపడుతున్నారని వివరించారు. రాష్ట్రంలోనే అత్యధిక నిధులు, పదవులు నియోజకవర్గంలో అందించిన నాయకుడు అబ్బయ్యచౌదరి అని కొనియాడారు. కలపర్రులో అబ్బయ్యచౌదరి చేసిన అభివృద్ధిని ప్రజలకు స్థానిక నాయకులు వివరించాలన్నారు. ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, జిల్లా రైస్ మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్‌చౌదరి, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, ఎంపీటీసీ నాగరాజు, నాయకుడు కిరణ్‌కుమార్ ఉన్నారు.

జగన్ మళ్లీ సీఎం కావాలని పాదయాత్ర



టెక్కలి నుంచి తిరుమలకు పాదయాత్ర చేస్తున్న గురున్నాథ్ యాదవ్

భీమడోలు: వచ్చే సాధారణ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయదుందుభి మోగించి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి కావాలని కోరుతూ శ్రీకాకుళం జిల్లా టెక్కలికి చెందిన రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షుడు, పార్టీ సీనియర్ నాయకుడు జి.గురున్నాథ్ యాదవ్ టెక్కలి నుంచి తిరుమల తిరుపతికి చేపట్టిన పాదయాత్ర మంగళవారం రాత్రి భీమడోలు చేరుకుంది. బుధవారం ఉదయం జాతీయ రహదారి మీదుగా ఆయన తన అనుచరులతో కలిసి పాదయాత్ర ప్రారంభించారు. రహదారిపై యాదవ సంఘం నాయకులు, పార్టీ నాయకులు ఆయన్ని కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గురున్నాథ్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ముందుకెళుతున్నట్టు చెప్పారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలే వైసీపీకి విజయాన్ని అందిస్తారని, పూర్తి నమ్మకం ఉందన్నారు. ఈనెల 8న టెక్కలి నుంచి పాదయాత్ర ప్రారంభమైందని, 1080 కిలో మీటర్ల పాదయాత్ర చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు 480 కిలో మీటర్ల పాదయాత్రను పూర్తి చేశానన్నారు. డిసెంబర్ 3 నాటికి తిరుమల దేవస్థానానికి చేరుకుంటానని చెప్పారు. ఆయన వెంట అనుచరులు పాల్గొన్నారు.

శ్రీరాముని అక్షింతల శోభాయాత్ర



అక్షింతల కలశాన్ని ఆహ్వానిస్తున్న అడవికొలను వాసులు

నిడమర్రు: భవ్య రామమందిర నిర్మాణం పూర్తవుతోన్న నేపథ్యంలో భగవాన్ రామ్‌లల్లా విరాజ్‌మాన్‌ను పూజించిన పవిత్ర అక్షింతలు బుధవారం అడవికొలను చేరాయి. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆ సంస్థ సభ్యులు పాపోలు సూర్యారావు అయోధ్య అక్షింతల కలశానికి గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. అక్షింతలను పర్వత ఆంజనేయుని సన్నిధిలో భద్రపరిచారు. వచ్చే జనవరి 22న అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రాణప్రతిష్ఠ నేపథ్యంలో మండల వ్యాప్తంగా ఈ అక్షింతలనే ఆహ్వానంగా భక్తులకు అందిస్తామని గాజుల సత్యనారాయణ తెలిపారు. డిసెంబరు 15 వరకు ఈ అక్షింతలకు ప్రత్యేక పూజలు చేసి 20వ తేదీలోపు మండల వ్యాప్తంగా శోభయాత్రలు నిర్వహించి ప్రతి ఇంటికీ ఈ అక్షింతలు అందించనున్నట్టు మరో సభ్యుడు నిమ్మల జయప్రకాష్ నారాయణ తెలిపారు. తొలుత అక్షింతల కలశానికి మహిళలు హారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో దనుకొండ రామాంజనేయులు, మాజీ జెడ్పీటీసీ రాంమ్మూర్తి, సర్పంచ్ పాల వెంకన్న తదితరులున్నారు.

దెందులూరులో..

దెందులూరు: అయోధ్య రాముని అక్షింతలు దెందులూరు రామదండు కమిటీ బుధవారం దెందులూరు తీసుకొచ్చారు. గ్రామంలో ఒక రోజు నిర్ణయించి మండలంలో అన్ని గ్రామాల వారిని పిలిచి వారందరికీ అయోధ్య రాముని అక్షింతలు అందిస్తామని రామదండు కమిటీ ప్రతినిధి సుగ్గిశెట్టి నూకరాజు తెలిపారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్రపై అవగాహన



సదస్సులో మాట్లాడుతున్న జేసీ లావణ్యవేణి

భీమడోలు: వికసిత్ భారత్ సంకల్ప యాత్ర విజయవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉందని జిల్లా సంయుక్త కార్యదర్శి బి.లావణ్యవేణి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రపై వివిధ శాఖల అధికారులు, సచివాలయాల వలంటీర్లతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జేసీ బి.లావణ్యవేణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న వివిధ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమ విజయవంతానికి గ్రామ, మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పథకాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. జెడ్పీ సీఈఓ సుబ్బారావు మాట్లాడుతూ జిల్లాలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహణకు మార్గదర్శకాలను వివరించారు. గ్రామస్థాయిలో స్వాగత, సాంస్కృతిక, ఉత్సవ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆర్డీఓ ఎస్ఎస్‌కే ఖాజావలి, డీఎల్‌డీఓ లక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ సత్యనారాయణ, ఐసీడీఎస్ పీడీ పద్మావతి, పశుసంవర్థక శాఖ జేడీ నెహ్రూబాబు, ఎంపీడీఓ సీహెచ్ పద్మావతి, తహసీల్దార్ ఎం.ఇందిరాగాంధీ తదితరులు పాల్గొన్నారు.

భూ హక్కు పత్రాల పంపిణీ



భూ హక్కు పత్రాలను అందిస్తున్న కామిరెడ్డి నాని

దెందులూరు: శ్రీరామవరంలో చోడవరపు మల్లేశ్వరి, చోడవరపు రంగమ్మ, చోడవరపు సింహాచలం, చోడవరపు సీతారావమ్మలకు చెందిన 2.59 ఎకరాల డీకేటీ భూమి హక్కు పత్రాలను బుధవారం వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని అందజేశారు. లబ్ధిదారులు సీఎం జగన్‌మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కామిరెడ్డి ఆనంద్‌బాబు, కామిరెడ్డి బాలు, కామిరెడ్డి ప్రతాప్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు అక్కినేని శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి



కొత్తూరు గ్రామంలో ప్రజలకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ

పెదపాడు : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తోన్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదపాడు మండలం కొత్తూరు గ్రామంలో బుధవారం ఆయన జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీసీ డ్రెయిన్లు నిర్మించాలని, ఇళ్ల నిర్మాణానికి రుణాలు అందించాలని కోరడంతో ప్రజా సమస్యలను పరిష్కరించాలని అధికారులను అబ్బయ్య చౌదరి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అబద్ధపు హామీలతో వచ్చేందుకు సిద్ధపడుతున్నారని, అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. గ్రామంలోనే ప్రజలకు సత్వర సేవలు అందించాలనే ఉద్దేశంతో గ్రామ సచివాలయ వ్యవస్థను, సేవలను ఇంటి ముందుకే అందించేందుకు వలంటీర్ వ్యవస్థను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకేసారి 2.60 లక్షల సచివాలయ ఉద్యోగాలు యువతకు అందించిన ఏకైక సీఎం జగన్ అని కొనియాడారు. ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ బల్క్ మిల్క్ సెంటర్లు నిర్మించారని తెలిపారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, మల్టీపర్పస్ సెంటర్లు నిర్మించామని చెప్పారు. పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికీ రూ.1 లక్ష నుంచి రూ.8 లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉన్న తమని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, స్థానిక సర్పంచ్ కడిమి పద్మావతి, నాయకులు కడిమి గోవిందరావు, సంబంగి శ్రావణ్ కుమార్, రాజుపేట సర్పంచ్ తొందురు క్రాంతికుమార్, కోట గోవర్ధన్, ఇల్లూరి విజయ్, పాతముప్పర్రు మాజీ సర్పంచ్ సంతోష్‌కుమార్, బాల్ద ప్రసాద్, సీహెచ్ సాయి శ్రీనివాస్ ఆవల గోవిందరావు, కొండేలాజరు సూర్యదేవర నాగేశ్వరరావు బొల్లు శివయ్య తదితరులు పాల్గొన్నారు.

గొడౌన్ల వినియోగంపై అవగాహన



మాట్లాడుతున్న జిల్లా సహకార అధికారి మిల్టన్

పెదవేగి : పంట ఉత్పత్తులను నిల్వ చేసుకుని మంచి ధర వచ్చినప్పుడు విక్రయించుకోవడం ద్వారా రైతుకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని జిల్లా సహకార అధికారి (డీసీఓ) డి.మిల్టన్ అన్నారు. పెదవేగి మండలం ముండూరు సొసైటీలో సొసైటీ చైర్మన్ చెరుకూరి ప్రసాదరావు అధ్యక్షతన గొడౌన్ల వినియోగంపై బుధవారం ఏర్పాటుచేసిన రైతుల సమావేశంలో మిల్టన్ మాట్లాడారు. పంట చేతికొచ్చిన సమయంలో గిట్టుబాటుధర లేకపోతే ఆశించిన ధర లభించేదాకా పంట ఉత్పత్తులను సహకార సంఘాల గోడౌన్లలో నిల్వ చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. నిల్వ చేసిన పంట ఉత్పత్తుల ధరలో 80 శాతం రుణాన్నీ బ్యాంకుల ద్వారా అందిస్తున్నట్టు చెప్పారు. గొడౌన్లలో పంట నిల్వ చేయడం ద్వారా ఆన్‌లైన్‌లో పంటను విక్రయించుకోవడానికి అవకాశం ఉందన్నారు. డీఆర్ అబ్దుల్ హరి, ప్రోగ్రామ్ డైరెక్టర్ శ్యామ్‌కుమార్, పీడీ సెల్ రీసోర్స్ పర్సన్ సూర్యప్రకాశరావు, ఏలూరు రామచంద్రరావుపేట బ్రాంచ్ సూపర్వైజర్ పణీంద్ర, ముండూరు సొసైటీ కార్యదర్శి బీవీఎస్ ప్రసాదరావు, సొసైటీ డైరెక్టర్స్ ముత్యాల గణపతి, కొలుకులూరి చిన నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వైద్య శిబిరం

నిడమర్రు: వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బువ్వనపల్లి గ్రామంలో డెంగీ బాధితులు కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని బుధవారం మండల వైద్యాధికారిణి పి.తేజశ్రీ సందర్శించారు. సిబ్బందికి తగిన సూచనలు చేశారు. సర్వేలో జ్వర పీడితులు ఐదుగురిని గుర్తించి వారికి ఉచితంగా మందులు అందజేశారు. వీరికి మలేరియా, డెంగీ లేదని రక్త పరీక్షల్లో నిర్ధారణ అయినట్టు సబ్ యూనిట్ అధికారి వైవీ లక్ష్మణ్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో దోమల నివారణకు మందును స్ప్రే చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి పి.కృపావరం, హెల్త్ సూపర్‌వైజర్ ఎస్వీ ప్రియదర్శిణి తదితరులున్నారు.

అగ్నిప్రమాద బాధితులకు పరామర్శ



బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కొఠారు

దెందులూరు: అగ్నిప్రమాద బాధితులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. బుధవారం రామారావుగూడెంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదానికి గురైన పద్మరాజు కుటుంబం సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి, ఓదార్చారు. పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, సర్పంచ్ పర్వతనేని శ్రావణి సుధీర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పర్వతనేని వెంకట్రాజు, ఎంపీటీసీ కాలి ఇస్రాయేలు, ఉప సర్పంచ్ కస్సే శ్రీనివాసరావు, నాయకులు యలమర్తి రామకృష్ణ, తేరం ప్రసాద్, పర్వతనేని నరేంద్ర, పి.బాబ్జి, పుల్లా ప్రసాద్ ఉన్నారు.

ఆడపిల్లలను రక్షించండి

గణపవరం: ఆడపిల్లలను సంరక్షించాలని, ఆడపిల్ల కుటుంబానికి వెలుగు అని గణపవరం మండలం జల్లికొమ్మర సర్పంచ్ కురెళ్ల వెంకటరత్నం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తులసి అన్నారు. బుధవారం గ్రామంలో పంచాయతీ, వైద్య ఆరోగ్యసిబ్బంది బేటీబచావ్.. బేటీ పడావ్ కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి అడబాల ప్రసాద్, అంగన్‌వాడీ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.